# మహారత్య

## - నామని సుజనాదేవి

అది నేను ఆఫీసులో చేరిన రెండోరోజు. క్షేమంగానే చేరి ఆఫీస్‌లో జాయిన్ అయినట్లుగా పుట్టింట్లో వున్న భార్యామణికి ఫోన్ కొట్టి ఆఫీస్‌కొచ్చేసరికి కాస్తంత ఆలస్యమయ్యింది. నా సీట్‌కెసి వెళ్ళబోతూ నా సీట్ ఎదురు సీట్లో వర్క్ చేసుకుంటున్న మెరుపుతీగను చూసి నిజంగా ముగ్ధుణ్ణయి కళ్లప్పగించాను.

'కలువరేకుల కన్నులు, సంపెంగ నాసిక, శంఖంలాంటి మెడ, తమలపాకుల్లాంటి పల్చని పెదాలు, చిన్న నోరు, చంద్రబింబంలాంటి మోముపై అల్లనల్లన కదలాడే మేఘాల్లాంటి నల్లని ముంగురులు' అని పుస్తకాలలో వర్ణించేది ఈమెను చూసే కాబోలు అనేట్లుగా బ్రహ్మదేవుడు పాలమీగడ తెలుపుదనాన్ని, మంచి గంధంలోని నునుపుదనాన్ని, గులాబీలలోని సుకుమారత్వాన్ని కలిపి నిష్టగా చేసిన పుత్తడిబొమ్మలా ఉందామె. లేత గులాబీరంగు చీర, మ్యాచింగ్ బ్లౌజుతో తల్లోని గులాబీ ఓరగా తొంగి చూస్తుంటే గులాబీ సుందరిలా ఉందామె.

''ఏంటి సార్ అలా చూస్తున్నారు? ఓహో... నిన్న ఆ మేడమ్ రాలేదు కాబట్టి మీకు పరిచయం చేయలేదు కదూ'' అన్న నా పక్క సీటుప్రభాకర్ మాటలతో ఇహలోకంలోకొచ్చి పడ్డాను. కారణం ఇంతవరకూ అలా సభ్యతలేకుండా మరచి ఎప్పుడూ ప్రవర్తించలేదు.

''తను శివాణి అని జూనియర్ అసిస్టెంట్. వీరు కొత్తగా ప్రమోషన్‌పై వచ్చిన ఆఫీసర్ శరత్‌చంద్ర. వీరు రచయిత కూడా'' అంటూ పరస్పర పరిచయం చేసాడు.

లేచి నిల్చుని నమస్కారం చేస్తున్న శివాణికి ప్రతి నమస్కారం చేసి వచ్చి కూర్చున్నాను. కూర్చున్నా నన్న మాటేగానీ చూపులు ఎప్పటికీ ఆమెవైపే మళ్ళుతున్నాయి. అలాగని నేను పచ్చి ఆవారానని, ఆడవాళ్ళంటే పడి ఛస్తాననుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇంతవరకూ ఎంతమంది ఆడవాళ్ళనో చూసానుగానీ ఎప్పుడూ నేను చలించలేదు. కానీ ఇప్పుడు ఆమెను చూసాక నాలో ఎందుకో ఏదో స్పందన. ఆమెలో ఏదో ఒకరకమైన ఆకర్షణ శక్తి ఉంది. నేను రచయితను అని చెప్పగానే ఆమె కళ్లల్లో మెరిసిన మెరుపు నా దృష్టిని దాటిపోలేదు.


ఎప్పుడూ గంభీరంగా ఉండే నేను అదే స్థితిని కొనసాగించడానికి కొంచెం అవస్థ పడవలసివచ్చింది. ఎందుకోగానీ ఎప్పటికీ చూపులు ఆమెవైపే వెళ్ళేవి. కానీ ఈ విషయం ఎవరూ గమనించకుండా జాగ్రత్త పడేవాడ్ని. కారణం నేను బయటపడతానని కాదు గానీ నావల్ల ఆమెకి ఏ ఇబ్బంది ఏ రకంగానూ కలగ కూడదని, యధాలాపంగా తలెత్తినట్లుగా, ఎవరితోనైనా మాట్లాడుతూ చూసినట్లుగా చూసేవాడ్ని. అయినా మరీ ఎదురు సీటే అవడంవల్ల కూడా నా వర్క్ నేను చేసుకుంటున్నా, ఆమె ఎవరితో ఏం మాట్లాడుతున్నా వినిపించేది.

ఆ సెక్షన్‌లో ఆమె పై ఆఫీసర్‌ను నేనే కావడంతో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం కూడా పెరిగింది. మాటల మధ్యలో ఆమె నా రచనలు చాలా చదివిందనీ, నా రచనలంటే ఇష్టమనీ చెప్పింది.

తర్వాత నాకు తెల్సిన విషయమేమిటంటే ఆమెకి ఇదివరకే పెళ్లయిందని, కానీ భర్త మంచివాడు కాకపోవడంతో త్వరగానే విడిపోయి వచ్చేసిందని, కొంతకాలం తరువాత ఈ మధ్యకాలంలోనే విడాకులు వచ్చాయని తెలిసింది.

ఎందుకో తెలియదుగానీ నా మనస్సు, ఆలోచనలు పదేపదే ఆమెవైపే మళ్ళేవి. ఏ శిల్పో శ్రద్ధగా చెక్కిన శిల్పమో అన్పించేవి. రెండు విల్లుల్లా వంగిన కనుబొమల మధ్య మెరిసే ఎర్రటి సింధూరం అప్పుడే ఉదయిస్తున్న ఉదయభానున్ని గుర్తుకు తెచ్చేది. ఎప్పుడైనా పొడుగు జడలోని అం... చూసిన నేను ఆమె ఉంగరాల పొట్టి జడలో కూ... అంత అందం ఉంటుందని మొదటిసారిగా తెలు... కున్నాను. ఆకుపచ్చరంగు చీర కట్టినప్పుడు వనదే... తలా, ధవళవర్ణపు చీర కట్టినప్పుడు దివి నుండి భువికి విహారార్ధమై వచ్చిన దేవకన్యలా... ఇలా ప్రతి రోజూ కొత్తగానే కన్పించేది.

ఆమె ఒక్కక్షణం సీట్లో కూర్చోక ప్రక్కకు వెళ్తే నాలో ఏదో నిరాశ... ఇదేమిటి నా మనసెందుకిలా అవుతోంది? ఎంత అదుపులో పెట్టుకుందామన్నా ఆలోచనలు ఆమెని వీడి రానంటున్నాయి. ఆమె కూర్చునే కుర్చీ చూసినప్పుడు ఆమెను తనలో పొదువుకోవడానికి ఆ కట్టె ఎంత అదృష్టం చేసుకుందో అనిపించేది. ఆమె చేతిలోని సుకుమారంగా కదిలే కలాన్ని చూసినప్పుడు 'అయ్యో నేను కనీసం ఆ కలాన్నయినా కాకపోతిని, ప్రేమ అనే సిరాను నాలో నింపుకుని తామరతుండల్లాంటి ఆ వేళ్ళ మధ్యలో ఇమిడి నా హృదయ వేదన ఆమె ముందు పరచడానికి అనిపించేది. గాలికి అలవోకగా కదిలే చెవి జూకాలను చూస్తే అవి నన్ను చూసి గర్వంగా నవ్వుతున్నట్లు అనిపించేది. ఉండీలేనట్లు మెరిసే ముక్కుపుడకను చూసి ముక్కు పుల్లాకు మెరిసెను... మెరిసెను...ముద్దులోలాకు కులికెను కులికెను' పాట గుర్తుకొచ్చేది. పని చేస్తుంటే చిరుసవ్వడి చేస్తూ కదిలే ఆ గాజుల సవ్వడి వింటే కనీసం ఆ గాజునైనా కాకపోతిని, ఆ కుసుమ కోమలమైన చేయిని అంటి పెట్టుకునైనా తృప్తి పడడానికి అనిపించేది. మెడ నుండి వేలాడే గొలుసును చూస్తే వక్షద్వయం మధ్య ఒద్దికగా ఒదిగి మెడనలం



కరించిన హారాన్నయినా కాకపోతిని గర్వంగా శంఖం లాంటి మెడను కౌగలించుకుని ఉండానికి అన్పించేది. నడచినప్పుడు వచ్చే మృదు మధురమైన మంజీరనాదాన్ని విన్నప్పుడు అవి ఆ పాదాల నలంకరించినందుకు గర్వంగా చేస్తున్న మందహాసాల్లా అన్పించేది.

ఇలా నా పరిస్థితి ఎక్కడివరకు వచ్చిందంటే ఆమె సీట్లో లేకుండా వేరే సెక్షన్‌కి వెళ్లినా, ఇద్దరి మధ్యలో ఎవరైనా కస్టమర్స్ చాలాసేపు అడ్డం వచ్చినా ఆమెను చూడనిది ఉండలేని స్థితికొచ్చేసాను.


ఎవరితోనైనా అనర్గళంగా మాట్లాడి, ఎన్నోసార్లు వేదికలెక్కి ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్న నేను ఆమె ముందు మాత్రం తడబడేవాడిని. ఆమె మాట్లాడితే ఎందుకు నాలో ఇంత కలవరమో నాకర్థం కాకపోయేది. కారమ్స్‌లో ఎన్నోసార్లు డివిజన్‌లో ఫస్ట్ వచ్చిన నేను ఆమె బోర్డ్ దగ్గర కూర్చుందంటే ఆ ఆలోచనకే నా వేళ్లలో వణుకుతో సరిగ్గా ఆడలేకపోయేవాడ్ని. ఈ అలజడంతా ఆమెవల్లనే అని ఎలా చెప్పేది? పది నిముషాలు ఆమె రావడం ఆలస్యమైనా నా మనస్సు ఆందోళన దాచుకోలేకపోతుందని ఎలా చెప్పాలి? నాదేమీ టీనేజ్ వయస్సు కాదే ఏదో మోజు, ఆకర్షణ అనుకోవడానికి... అలాగని నా భార్యపై నాకు ప్రేమ లేదా... అంటే... ఉంది.

మరి ఈమెను చూడకుండా ఉండగలనా అంటే లేదు... అలాగని ఆమె గురించి పిచ్చి పిచ్చి ఊహలు కూడా చేయడంలేదు. ఇదంతా కేవలం సౌందర్యోపాసనేనా? ఏమో... ఈ ద్వైదీభావంతో చచ్చిపోతున్నాను. ఇంట్లో పడుకునేంతవరకు ఆమె ఆలోచనలే. నిద్రపడితే కలలో కూడా ఆమే. 'ఎదుటా నీవే.. ఎదలోనా నీవే... ఎటు చూస్తే అటు నీవే... కలవైనా కావే...' అన్నట్టుంది నా పరిస్థితి.

ఆ రోజు శివాణి ఆఫీస్‌కి రాలేదు. చెప్పలేదుకదా. వస్తుందేమోనని ప్రతి నిముషానికి గడియారం చూసాను. చేసే పనేది తలకెక్కడంలేదు. ఇన్‌డైరెక్ట్‌గా ఎందుకు రాలేదు తెలుసుకోచూసినా ఎవరూ సరైన కారణం చెప్పలేకపోయారు. ఆ రోజంతా చాలా నిరాశగా, ఎంతో వెలితిగా అన్పించింది. నాలో ఏమాత్రం ఉత్సాహంలేదు. తర్వాత పని వత్తిడిలో అంతా మర్చిపోయాను. కానీ ఆ రాత్రంతా ఆలోచించాను. ఒక్క రోజు కనబడకపోతే ఇలా పిచ్చివాణ్ణయ్యాను? ఇక జీవితమంతా ఎలా? ఇలా అనేక తర్జనభర్జనల అనంతరం చివరకు నా బాధ అంతా అక్షరాల రూపంలో పెట్టి నిర్ణయం ఆమెకే వదిలేయడానికి నిర్ణయించుకుని ఉత్తరం రాసి జేబులో పెట్టుకుని ఆఫీస్‌కెళ్లాను.

ఆమె ఇంటికి వెళ్లే ముందర ఉత్తరం ఇవ్వడానికి





## 'దొంగోడు'గా రవితేజ

నాలుగుపదుల వయసులో వరుస హిట్‌లు ఎలాంటి హీరోనైనా ఆశ్చర్యానికి, అంతులేని ఉద్వేగానికి గురిచేస్తాయి. మొన్నటి వరకూ సాదాసీదా హీరోగా జీవనం కొనసాగిస్తూ, అప్పుడప్పుడు వచ్చే అవకాశాల్ని వినియోగించుకుంటూన్న రవితేజ ఇప్పుడు బిజీ హీరో అయిపోయాడు. 'ఇట్లు శ్రావణీ సుబ్రహ్మణ్యం', 'ఔను...వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు', 'ఇడియట్', 'ఖడ్గం' సినిమాలు హీరోగా మంచి క్రేజ్‌ని తెచ్చిపెట్టాయి. ఈ చిత్రాలతో క్లాస్‌తో పాటు మాస్ ఇమేజ్‌ని సొంతం చేసుకున్నాడు. జయం హీరోయిన్ సదాతో కలిసి 'దొంగోడు'గా మళ్లీ ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాడు. ఓ మలయాళ చిత్రాన్ని తెలుగులో 'దొంగోడు'గా రీమేక్ చేస్తున్నారు. ఈ చిత్రానికి భీమనేని శ్రీనివాసరావు దర్శకుడు. ఈ చిత్రం కోసం మరో హీరోయిన్ ఎంపిక జరగవలసి ఉంది. విద్యాసాగర్ సంగీతాన్ని అందిస్తున్నారీ చిత్రానికి.

—రాజా

నిర్ణయించుకున్నాను. ప్రొద్దుట్నుంచీ ఒకటే టెన్షన్. అసలు తీసుకుంటుందా? ప్రశ్నార్థకం ఫేస్ పెడుతుందేమో! ఏమిటంటే ఏమనాలి? అపార్థం చేసుకున్నానని బాధపడుతుందా? నా ఆలోచనలు అన్నీ తెలిసాక ఆమె నిర్ణయం ఎలా ఉంటుందో? ఇంతవరకు గౌరవంగా చూసిన నన్ను చులకన చేస్తుందేమో! ఆ తరువాత అదే.. తన నిర్ణయం చెప్పిన తరువాత తను మళ్ళీ మామూలుగా ప్రవర్తించగలడా? ఇలా రకరకాల ఆలోచనలతో సమమతమయ్యాను.

నిన్న ఎందుకు రాలేదో తెలుసుకోవాలనుకున్నాను. పైగా ఆ రోజు ఎందుకో శివాణి చాలా డల్‌గా ఉందనిపించింది. ఆరోగ్యం బాలేదేమో అనుకుని ''శివాణీ! నిన్నెందుకు రాలేదు. ఈ రోజు కూడా డల్‌గా ఉన్నావేం. ఒంట్లో బాగాలేదా'' అన్నాను కాస్తంత ఆర్తిగా లంచ్ అవర్‌లో ఎవరూ లేనప్పుడు.

ఆమాత్రం ఓదార్పుకే కదిలిపోయినట్లు కళ్లనిండా నీళ్ళు నిండుకున్నాయి ఆమెకు. బాధనిపించి కుర్చీ లాక్కుని ఆమె ఎదురుగా కూర్చుని అనునయంగా అడిగాను ''ఎవ్వరైనా ఏమైనా అన్నారా?''

'లేదు' అన్నట్లుగా తల అడ్డంగా ఊపింది.

''పోనీ ఏమైనా పర్సనల్ ప్రాబ్లమ్సా. నా చేతిలో పరిష్కార మార్గముంటే తప్పక చేస్తాను. లేదంటే ఆత్మీయులతో పంచుకుంటే నీ గుండె బాధ కొంచెమైనా తగ్గుతుంది. ప్లీజ్ చెప్పవూ'' అంటూ అనునయంగా ఐదు నిముషాలు మాట్లాడాను.

ఒక పావుగంటవరకూ ఏమీ మాట్లాడలేదు.

ఆ తరువాత ''నన్ను ఆప్తమిత్రుడిగా భావించకుంటే... సరే నీ ఇష్టం'' అంటూ నిష్ఠూరంగా నేనన్నాక నెమ్మదిగా మొదలుపెట్టింది.

''నేను పుట్టకముందే నాన్న పోయారు. పుట్టగానే అమ్మ పోయింది. ఉన్న కొంచెం ఆస్తి తీసుకోవడానికి, నన్ను పెంచే నెపంతో మేనత్త తీసుకెళ్లిపోయింది. కానీ చాలా దీనాతిదీనంగా, ప్రేమాభిమానాలంటే ఏమిటో తెలియకుండా పెరిగాను. అతికష్టంమీద ప్రైవేట్‌గా చదువుకున్నాను. ఏదో చేతులు దులుపుకోవడానికి తాగుబోతునిచ్చి పెళ్లి చేసారు. అక్కడ ఉన్నది కొన్నిరోజులే అయినా నరకయాతన అనుభవించాను. ఏదో భగవంతుని అనుగ్రహంవల్ల ఈ ఉద్యోగం వచ్చింది. విడాకులే చాలా కష్టంగా వచ్చాయి. కానీ నా అందమే నాకు శాపంగా మారి ఎన్నో చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. నిన్నటికి నిన్న నేను అద్దెకుండే ఇంటి ఓనర్ భార్య పుట్టింటికి వెళితే ఓనర్ నా చేయి పట్టుకున్నాడు. నేను చెంప పగలగొడితే 'నాతో నవ్వుతూ మాట్లాడితే నాపై ఇష్టం వుందేమో అనుకున్నాను. నాకూ నీపై ఇష్టం వుంది. ఇప్పుడు కాదన్నావుగా... చూడు'' అంటూ ... మంచిదాన్ని కాదని ప్రచారం చేస్తున్నాడు. ... మగవారితో నవ్వుతూ మాట్లాడకూడదా సార్! ... అలాగే అనుకున్నారా సార్! ఆడ మగ నవ్వుతూ మాట్లాడితే అది తప్పక ఆకర్షణే కావాలా సార్. ... ట్టువుల ప్రేమను, మంచిమిత్రుని ప్రేమను ... చదా సార్. మన సమాజం... అందులోని మన ... కూడా ఆడ, మగ స్నేహాన్ని కేవలం ఒక కోణం ... చూడడం ఇందుకు కారణమేమో! ఎందుకో ... మీరు ప్రేమగా పలకరిస్తుంటే నాకు తెలియని ... టినుండి నేను కావాలనుకున్న అనురాగాన్ని ... చూసాను. ఇప్పటివరకూ నేనెలా వున్నా గేలి చేసేవా... గానీ పట్టించుకున్నవారే లేరు. కానీ మీరు నా బా... గుర్తిస్తే ఎందుకో నా గురించీ అడిగేవారున్నారనిపి... సంతోషంతో కళ్లనీళ్ళొచ్చాయి... సారీ సార్!'' అం... శివాణి. నేవిన్నదీ జీర్ణం చేసుకోవడానికి నా మెదడుకు కొంచెం శ్రమనే కలిగింది. ఛ... ఎందరికో ఆదర్శం... రచనలు చేసి పాటించ నేర్చిన నేను మాత్రం ఏ... చేసాను? పెళ్లయినా సగటు మగవాడిలాగే ఆలోచిం... చాను. ఆమెవైపునుండి అసలు ఆలోచించలేదు. ఎందుకో ఇప్పుడు ఆమె నుదుట మెరిసే సింధూరం అమ్మవారి నుదుట కుంకుమలా పవిత్రంగా చీకటి పారద్రోలి చల్లటి వెన్నెల కురిపించే చందమామలా కన్పించింది. మన మనస్సును వాటి ఆలోచనలను తల్చుకుంటే మనం శాసించవచ్చునేమో... మనస్సులోని భావాలకు తగ్గట్టుగానే మన కళ్లకు దృశ్యాలు కూడా గోచరిస్తాయేమో!

అప్పుడే 'పోస్ట్' అంటూ వచ్చి నాతో సంతకం తీసుకుని నా చేతిలో పాకెట్ పెట్టి వెళ్లిపోయాడు పోస్ట్‌మన్.

తెరిచి చూసాను. ముత్యం పొదిగిన ఉంగరం. ఉత్తరం నా భార్య దగ్గర్నుంచి. 'ఆ రోజు నా బర్త్‌డే కాబట్టి తను దాచుకున్న డబ్బులతో ప్రేమను మేళవించి ఉంగర రూపంగా కానుక పంపుతున్నానని, నా నుండి ఉత్తరం లేకపోవడంవల్ల నా క్షేమ సమాచారాల పట్ల ఆందోళనగా ఉందనీ' దాని సారాంశం. నాపై నాకే అసహ్యమేసింది వెంటనే.

'ఛ...ఛ...నాపై ఇంత నమ్మకంగా ఇంత ప్రేమతో అక్కడ తను అల్లాడుతుంటే తను కనీసం ఆమె గురించి కూడా ఆలోచించలేదు. ఛ... తను క్షమార్హుడు కాదు. ఇప్పుడే తనకి ఫోన్‌చేసి రమ్మనాలి. తర్వాత... పెళ్లి చేసుకున్న నెలరోజులకే భార్యను పోగొట్టుకున్న తన భార్య తమ్ముడు శంకర్‌కి శివాణినిచ్చి పెళ్లి చేయాలి, ఒకవేళ ఇద్దరూ ఇష్టపడితే అనుకుంటూ.

''ఎక్కణ్ణుండి సార్ ఉత్తరం!'' అంటున్న శివాణితో– ''నీకు మంచి కంపానియన్ వస్తుంది మా ఆవిడ. తను రాగానే మా ఇంటికి తీసుకువెళతాను. అక్కడినుండే ఉత్తరం'' అంటూ లేచాను. జేబులోని ఉత్తరం ముల్లులా గుచ్చుకున్నట్లు అన్పించడంతో ముక్కలు ముక్కలుగా చింపి పారేసాను. ఇప్పుడు నా మనస్సు చాలా తేలికగా, హాయిగా ఉన్నట్లనిపించింది. ★

